కర్నూలు | నంద్యాల
వార్త
20 జూన్ 2025 శుక్రవారం పేజీలు 4

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**: ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాలి..**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, జూన్ 19, ప్రభాతవార్త :




జూన్ 21 వ తేదీన జిల్లా అంతటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై గురువారం మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21 తేదీన అన్ని వేదికల్లో కచ్చితంగా ఉదయం 7 గంటలకు యోగా కార్యక్రమం ప్రారంభం కావాలని అధికారులను ఆదేశించారు..ఉదయం 6.15 గంటలకు వెన్యూ లో అంతా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. యోగా చేసేందుకు మ్యాట్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.. తాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఏర్పాట్ల కోసం నిధులు విడుదల చేశామని, ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు.. ఎక్కడైనా ఏర్పాట్లు సరిగా చేయకపోతే మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ,తహసీల్దార్ బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. వేదికలు, ట్రైనర్లు,ఇంచార్జి లు తదితర వివరాలను ఈ రోజు అందచేస్తామని, ఆ మేరకు వేదికల ట్రైనర్ లు, ఇంచార్జి లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, ఆయా వేదికల్లో కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..రిజిస్ట్రేషన్ చేసుకున్న పౌరులు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజల నుండి వినతులను పునరావృతం కానీయకండి

**– అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి**

**బేతంచెర్ల, జూన్ 19, ప్రభాతవార్త:**

మండలంలో ప్రజల నుండే వచ్చే వినుతులను పునరావృతం కాకుండా తక్షణమే పరిష్కరించాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి అధికారులను అదేశించారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి గేస్ట్‌హౌస్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమంలో వినతులను స్వీకరించారు. అనంతరం అయా శాఖలకు సంబంధించిన అధికారులకు ప్రజల ఫిర్యాదులను సిఫారసు చేస్తు వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అదేశించడం జరిగింది. ఒకే సమస్యపై రెండు మూడు సార్లు వినతులు రాకుండగా చూడాలని ప్రజల సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులను అదేశించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామిలను నేరవేరుస్తుందన్నారు. అలాగే ఉచిత కుట్టు మిషన్‌లను మహిళలకు బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరు అయిన 140 కుట్టు మిషన్లు మహిళలకు పంపిణి చేశారు. అలాగే వ్యర్థాల నుండి సంపదను సృష్టించేందుకు ఏర్పాటుచేసిన కేంద్రాన్ని ఆయన నగర పంచాయితీ కమిషనర్ హరి ప్రసాద్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఆర్థికదోపీడిని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే నగర పంచాయితీ కార్మికుల వేతనాలుపెంచాలని సిఐటియు నాయకులు కోరారు. అయా కార్యక్రమాలో ఆర్డీఓ నరసింహులు, తహశీల్దార్ నాగమణి, ఎంపీడిఓ ఫజల్ రహిమాన్, టిడిపి నాయకులు యల్లా నాగయ్య, బుగ్గన ప్రసన్నలక్ష్మీ, సోమశేఖర్‌రెడ్డి, న్యాయవాది భాస్కర్‌రెడ్డి, వర్ధన్‌రెడ్డి, ఎరుకల చెరువు శివ, రాజశేఖర్, బీమేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల.. అరాచకం..!?

- కారణం లేకుండా చితకబాదిన పోలీసులు
- కోర్టును ఆశ్రయించిన బాధితులు
- పోలీస్ స్టేషన్ పై సెర్చ్ వారెంట్ ఇచ్చిన కోర్టు
- సీసీ కెమెరా ఫుటేజ్ అడిగిన కోర్టు
- సీసీ కెమెరాలు ఫుటేజ్ లేదన్న పోలీసులు
- కేసు విత్ డ్రా చేసుకోకుంటే మరో నాలుగు తప్పుడు కేసులు



కర్నూలు, ప్రభాతవార్త :

**పోలీసులు రాత్రంతా స్టేషన్లో వేసి కొట్టారు... ఎందుకు కొట్టారో కారణం చెప్పమంటే... మేము పోలీసులం.. అదే కారణం.. అన్న చందంగా వ్యవహరించారు. ఈ వ్యవహారంలో కోర్టు నుంచి పోలీసులకు ఆదేశాలు వచ్చాయి.. ఎస్టి కమిషన్ నుంచి పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు వచ్చాయి.. ఇప్పటికి నెల రోజులు దాటిన సదరు వ్యవహారంపై చర్యలు కాదు కదా .. కనీస విచారణ జరుగుతున్న దాఖలాలు కూడా లేవు. ఉన్నతాధికారుల ఉదాసీనతను అలుసుగా తీసుకున్న సదరు పోలీసులు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధితుడిని మరోసారి బెదిరించారు.. కంప్లైంట్ విత్ డ్రా చేసుకోకపోతే.. మరో నాలుగు తప్పుడు కేసులు పెడతాను అంటూ వార్నింగ్ ఇచ్చారు.. ఈ పరిస్థితులలో సదరు బాధితులు ఏం చేయాలి.. ఎక్కడ బతకాలి.. కోర్టును ఆశ్రయించారు కానీ పోలీసులు కోర్టుకు సరైన సమాధానం చెప్పడం లేదట.. దీంతో తాను పక్క రాష్ట్రానికి వలస పోతానంటున్నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగలకు చెందిన ఓ పౌరుడు.. ప్రజలను రక్షించాల్సిన పోలీసులు ఇలా చేయడాన్ని ఏమంటారు...**

కర్నూలు నగరానికి చెందిన దేవేంద్ర నాయక్ డోన్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో దుకాణాలు నిర్వహిస్తున్నాడు. తరచుగా డోన్‌కు వెళ్లి వస్తుంటాడు. ఈ క్రమంలో గత నెల ఆరవ తేదీన ఆయనను పోలీసులు డోన్ అర్బన్ పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి అక్కడ ఇన్స్పెక్టర్ తో పాటు పోలీసులు తనను బాగా కొట్టారని బాధితులు కోర్టుకు, ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఇందులో పోలీసులు కొట్టడం బాధగా ఉన్నప్పటికీ.. అసలు ఎందుకు కొట్టారో కారణం చెప్పక పోవడం మరింత బాధగా ఉందని బాధితులు వాపోతు న్నారు. అయితే స్థానిక సమాచారం మేరకు బాధితుడు చిన్నపాటి వివాదంలో ఇరుక్కోవడంతో అతనిని పోలీసులు స్టేషన్ కు తీసుకెళ్లారని ఒక వాదన ఉంది. అదే క్రమంలో ఆ స్టేషన్లో పనిచేసే ఒక కానిస్టేబుల్ తో గతంలో వాగ్వివాదం జరగడంతో తాజా సంఘటనలో స్టేషన్కు తీసుకెళ్లారని.. చర్చ జరుగు తుంది. కారణాలు ఎన్ని ఉన్నప్పటికీ సదరు కారణాలపై కంప్లైంట్ లేకపోవడమే కాక.. అతనిని స్టేషన్కు తీసుకువచ్చినట్లు రికార్డులలో ఎక్కడా లేదు. ఇప్పటివరకు అతనిపై సదరు పోలీస్ స్టేషన్ లో ఎలాంటి కేసు నమోదు కాలేదు.

• వివరాలు 2లో

## యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**నంద్యాల, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి**

ఈనెల 21న అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని విజయవంతం చేసేలా జిల్లా అధికారులు సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్రముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాదినోత్సవం విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. అన్ని గ్రామ, మండల, మున్సిపల్, జిల్లా ప్రదేశాల్లో ఉదయం 6గంటలకు హాజరై ఫోటోలు తీసేలా చూడాలన్నారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు అందజేయాలన్నారు. యోగాశిక్షణ ఇచ్చిన గురువులకు సర్టిపికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల21న నంద్యాల టెక్కెమార్కెట్ యార్డులో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పెద్దఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని నంద్యాల ఆర్‌డిఓ, మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుగా ట్రయల్‌రన్ నిర్వహించి పకడ్బందీ ఏర్పాటుచేసుకోవాలని సూచించారు.



## విశాఖ ఆర్కే బీచ్‌లో యోగాంధ్ర వాక్ థాన్..!



**నంద్యాల, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి**

ఈనెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగాడేకు సన్నాహకంగా గురువారం విశాఖ ఆర్కేబీచ్‌లో నిర్వహించిన యోగాంధ్ర వాక్ థాన్ కార్యక్రమంలో భాగంగా ఎయూ కన్వెన్షన్ సెంటరు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలువరకు నిర్వహించిన భారీ ర్యాలీలో రాష్ట్రరోడ్లుభవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి, సహచరమంత్రులు, ఎంపి కలిశెట్టిఅప్పలనాయుడు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం ఆర్‌కే బీచ్ కేంద్రంగా జరిగిన యోగాసనాల ప్రదర్శనలో వందలసంఖ్యలో విద్యార్థులు, విశాఖ నగరవాసులతో కలిసి యోగసనాలు చేశారు. ఈనెల 21న ప్రదాని మోదీ రానున్న నేపథ్యంలో గిన్నిస్‌వరల్డ్ రికార్డు సృష్టించేలా లక్షలాదిమంది యోగాడేను విజయవంతం చేయాలని బిసి.జనార్ధనరెడ్డి పిలుపునిచ్చారు.

## విశాఖలో యోగాంధ్రపై.. మంత్రి బిసి సమీక్ష

**నంద్యాల, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి**

విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం కూటమినేతలు, వివిధ హోదా కలిగిన చైర్మన్లు, జోనల్‌ఇంచార్జిలు, పార్టీ క్రియాశీలక సభ్యులతో జరిగిన యోగాంధ్ర సమీక్షా సమావేశంలో సహచరమంత్రులతో కలిసి రాష్ట్రరోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి పాల్గొన్నారు. జూన్ 21న జరుగనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుని కేటాయించిన సచివాలయ పరిధిలో రిజిస్టర్ చేసుకున్న ప్రతి ఒక్కరిని కంపార్టుమెంట్లకు చేరుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొనే ఈ కార్యక్రమం ద్వారా విశాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసేలా కూటమినేతల పనితీరు ఉండాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరు ఉదయం 5గంటలకు కంపార్టుమెంట్లకు చేరుకునే విధంగా అధికారులతో సమన్వయం చేసుకుని ఎలాంటి సమస్యలు లేకుండ కార్యక్రామన్ని విజయవంతం చేయాలని సూచించారు.రాబోయే 36గంటలు మరింత బాధ్యత తీసుకుని ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూసే విధంగా క్షేత్రస్థాయిలో పనిచేసే ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నాయకత్వంలో యోగాంధ్రను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని మంత్రి బిసి.జనార్ధనరెడ్డి పిలుపునిచ్చారు.



## కలెక్టర్ దృష్టి.. మరలుస్తున్న.. డీఎంహెచ్వో..!

**: 20 రోజులైనా పోలీస్ శాఖకు చేరని వివరాలు**
**: డి ఎం హెచ్ ఓ కు దోషులను తప్పించాలనే ఉద్దేశం బలంగా ఉందా..?**
**: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నాలుగు నెలలు నుండి ఫిర్యాదు**





**కర్నూల్ హాస్పిటల్ జూన్ 18 ప్రభాతవార్త :**

మూడు నెలల గర్భిణీ కే దానమ్మ అనే మహిళను వాంతులు అవుతున్నాయి అని కారణంతో శివాని ఆసుపత్రి డాక్టర్ మహేశ్వరి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకుని వస్తే డాక్టర్ మహేశ్వరి ఇదే అదనుగా రోగిని అడ్మిట్ చేసుకొని చికిత్స ప్రారంభించింది. ప్రారంభించిన దశలోనే అది వికటించింది ఈ విషయాన్ని కప్పిపుచ్చుకునేందుకు రోగిని ఆసుపత్రిలోనే ఉంచాలి అని తాను చేసిన తప్పుడు వైద్యానికి మరో తప్పుడు వైద్యాన్ని అందిస్తూ మత్తు ఇంజక్షన్లు ఇస్తూ పెయిన్ కిల్లర్ ఇస్తూ చేతులకు కాళ్లకు పదేపదే ఇస్తూ అవి ఇన్ఫెక్షన్లుగా మారి పుండ్లుగా మారి చివరికి రోగి లోలోపనే శరీరం కూలిపోయే విధంగా చేసి చివరి దశలో రోగి బంధువులు గట్టిగా మందలించగా ఇక్కడ పరిస్థితి బాలేదు అంటూ ఒక తెల్ల పేపరు పై సంతకాలు చేయించుకొని హైదరాబాద్కు పంపించి వేసింది అక్కడికి డాక్టర్లు పేషెంట్ పరిస్థితి చూసి వైద్యం చేసిన వైద్యురాలకు చివాట్లు పెట్టి ప్రస్తుతానికి రోగి పరిస్థితి విషమించింది అని వాళ్ళు చేతులు వెత్తేశారు చివరగా కడుపులో ఉన్న శిశువును మరియు తల్లిని కాపాడలేమని అయినా సరే వాళ్ల ప్రయత్నాలు చేసి చనిపోయిన శిశువును బయటకు తీశారు ఇది కేవలం ఇన్ని రోజులు తీసుకున్న చికిత్స ద్వారానే ఇలా జరిగింది అని ధ్రువీకరించారు ఇదంతా భర్తకళ్ళముందే 77 రోజులు భార్యకు చికిత్స ఇప్పిస్తూ నరకయాతన అనుభవించి భార్యను పోగొట్టుకున్న బాధితుడికి న్యాయం చేయండి అని నాలుగు నెలలుగా కలెక్టర్ కార్యాలయం చుట్టూ పోలీస్ స్టేషన్ల చుట్టూ వైద్యశాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్న ఇసుమంతైన జరగని న్యాయం. స్పందనలో ఫిర్యాదు చేయడం స్టేజి పైకి కలెక్టర్ పిలవడం విచారణ చేయండి అని అధికారులకు ఆదేశించడం ఒక వారం పది రోజుల తర్వాత ఏదో ఒక సమాధానం పంపించడం పరిపాటిగా మారింది. న్యాయమందక పదేపదే ఫిర్యాదులు వస్తున్న నిర్లక్ష్యపు వైఖరితో జిల్లా వైద్య శాఖ అధికారులు ఇచ్చే సమాధానాలు నాలుగు నెలలుగా బాధితులని కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నాయి .శివాని ఆసుపత్రి డాక్టర్ మహేశ్వరి ఆసుపత్రిలో జరిగిన నిర్లక్ష్యపు వైద్యానికి బలైన ఒక మహిళ కొరకు భర్త తన సోదరి నాలుగు నెలల కాలం నుండి విచారణ జరిపించి బాధ్యులైన శివాని ఆసుపత్రి డాక్టర్ మహేశ్వరిపై చర్యలు తీసుకోండి అని సంబంధిత పూర్తి ఆధారాలు మరియు సాక్షాలను చూపెడుతున్న కనీసం ఆసుపత్రిలో జరిగిన వైద్యానికి సంబంధించి ఒక రిపోర్టు కూడా తయారు చేయలేదు. దీనిని బట్టి చూస్తే జిల్లా వైద్య శాఖ అధికారులు శివాని ఆసుపత్రి పై ఎందుకంత ప్రేమ చూపెడుతున్నారు అర్థం చేసుకోవచ్చు ఈ కేసు నుండి తప్పించండి అని డాక్టర్ మహేశ్వరి పేషంట్ కు చేసిన వైద్యం పై విషయాలు గోప్యతగా ఉన్నాయి లేకపోతే సాధారణ స్థితిలో ఉన్న ఒక మహిళను 77 రోజులు వైద్యం అందించి రోజురోజుకీ ఆరోగ్యానికి క్షీణింప చేసి తన చేతకాని వైద్యంతో మహిళా చావుకు పరోక్షంగా కారణమైన డాక్టర్ మహేశ్వరి పై ఎందుకు చర్యలు తీసుకోకూడదు ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష వీరు పడుతున్న ఆవేదనను దృష్టిలో ఉంచుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మరియు శివాని ఆసుపత్రి డాక్టర్ మహేశ్వరని విచారించగా ఆ విచారణలోని డాక్టర్ మహేశ్వరి తెల్ల మొహం వేసింది కలెక్టర్ ప్రశ్నించగా 77 రోజుల వరకు వైద్యం ఎందుకు చేశారు అంత క్లిష్ట పరిస్థితి ఉన్నప్పుడు ఎందుకు పేషెంట్ ను వేరే ఆసుపత్రికి కానీ ప్రభుత్వ ఆసుపత్రికి అన్ని బదిలీ చేయలేదు ఇది కచ్చితంగా పరోక్షంగా హత్య చేయడమే అటెంప్ట్ మర్డర్ కిందకే వస్తుందని దీనిపై...

• వివరాలు 2లో

## సీఎం రిలీఫ్ ఫండ్.. చెక్కు అందజేత

**– ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారుడు**

**గడివేముల, జూన్19, ప్రభాతవార్త :**

మండలంలోని తిరుపాడు గ్రామానికి చెందిన దూదేకుల పెద్ద రోశన్న అనే లబ్ధిదారుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) కింద మంజూరైన రూ.36 వేల చెక్కును గురువారం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చేతులమీదుగా అందజేశారు. తిరుపాడు టీడీపీ నాయకులు, నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షులు బీవీఎన్ రాజు ఆధ్వర్యంలో లబ్ధిదారుడికి



అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కింద అందిన చెక్కును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు పెద్ద రోశన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తనకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కును అందించడం సంతోషంగా ఉందన్ననరు. గ్రామంలో మొదటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు తనకే అందిందన్నారు. అన్నివిధాలా సహాయ సహకారాలు అందించిన ఎమె ్మల్యే గౌరు చరితారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## టీడీపీ సంస్థాగత ఎన్నిక కార్యవర్గ నియామకాల్లో చోటు కల్పించరూ..!

**– అధిష్టానానికి సినియర్ల వినతి**

**కోడుమూరు, జూన్ 19, ప్రభాతవార్త ః**

తెలుగుదేశం పార్టీలో ఎంతో కాలం నుంచి పని చేస్తున్నాం.. తమను గుర్తించాలని సినియర్లు అధిష్టానానికి విన్నవిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సంస్థాత ఎన్నిక కార్యవర్గ నియామకాలల్లో తమకు చోటు కల్పించాలంటున్నారు. నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాల్లో తెలుగుదేశం పార్టీలో ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న వారే గాక సుధీర్ఘ కాలం నుంచి పని చేస్తున్న క్యాడర్ అంతా పార్టీ అధిష్టాన్నికి విజ్ఞప్తి చేస్తున్నారు. గత నలభైళ్ల నుంచి ఈ ప్రాంతంలో అధికారం లేక పోయినా



ఎన్నో కష్ట కాలాల్లో కూడా తామంతా ధైర్యంగా ఉండి పార్టీకి వెన్నుదున్నుగా ఉంటూ పార్టీ బలోపేతంకు పనిచేస్తూ వస్తూన్నామని అంటున్నారు. ఈ నియోజకవర్గంలో ఇంత వరకు ప్రాతినిధ్యం వహించిన ప్రతిపక్ష పార్టీ పాలకుల ఆదిపత్య రాజకీయాల మూలంగా గ్రామాలల్లో వారి హవా కొనసాగడమే గాక ... టీడీపీ నాయకులు,కార్యకర్తలపై అనేక రకాలుగా అక్రమ కేసులు, ఇబ్బందులకు గురి చేసిన రోజులున్నాయని గుర్తుచేస్తున్నారు. వారి కుట్ర రాజకీయాల వల్ల టీడీపీ పార్టీని బలహీన పర్చేండమే గాక నామ రూపాలుగా లేకుండా చేసేందుకు అనేక రకాలుగా హింసించారని వాటిని ఏనాడు లెక్క చేయలేదని, పార్టీ మనుగడే తమ ధ్యేయంగా పనిచేస్తూ వచ్చామని అంటున్నారు. ఇలాంటి రాజకీయ పోకడలకు ఎదురొడ్డి గత ఎన్నికల్లో కోడుమూరు అసెంబ్లీ గడ్డపై పసుపు జెండా ఎగిరేందుకు నియోజకవర్గంలోని టీడీపీలోని గ్రామ స్థాయి నుంచి మండలం,నియోజకవర్గ స్థాయి వరకున్న క్యాడరంతా సైనికుల్లా పని చేశామన్నారు. గడచిన కాలం నుంచి నేటి వరకు కూడా తామంతా ఏనాడు పార్టీలో చోటు కల్పించాలని నియోజకవర్గ స్థాయిలో ఉండే కీలక నేతలెవ్వరినీ కోరిన రోజులు లేవంటున్నారు. కనీసం ఇప్పుడైన తమను గుర్తించి నియోజకవర్గ స్థాయిలో ఉండే సంస్థాగత ఎన్నికల కార్యవర్గ నియామకాలల్లో తాము పార్టీ కోసం చేసిన త్యాగాలను, సేవలను పరిగణలోకి తీసుకొని చోటు కల్పించాలని కోరుతున్నారు.

## రూ.6కోట్ల బిల్లులు రాక.. ఇబ్బందిపడుతున్న కాంట్రాక్టర్లు

**– నూతన కమిషనర్ శేషన్న అయినా స్పందిస్తారా?**



**నంద్యాల, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్రంలో అన్ని మున్సి పాల్టీలతో పోలీస్తే నంద్యాల మున్సిపాల్టీ తీరు అన్నింట్లో భిన్నంగానే ఉంటుంది. గత వైకాపా పాలనలో రాష్ట్ర వ్యాపంగా కాంట్రాక్టర్లు కోట్లాదిరూపాయల పనులు చేశారు. అయితే సంవత్సరాలు గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు ఒత్తిడి భరించలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. కొన్నిప్రాంతాల్లో రావాల్సిన బిల్లులో 5శాతం తీసుకుని బిల్లులు ఒకే చేశారనే ఆరోపణలున్నాయి. గతంలో ఉన్న కమిషనర్‌ను బిల్లుల కోసం కాంట్రాక్టర్లు సంప్రదించినా ఫలితం లేకుండపోయింది. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంతో తమ సమస్యలు తీరాయని భావించిన కాంట్రాక్టర్లకు నిరాశే మిగిలింది. కాంట్రాక్టర్లు మున్సిపల్‌శాఖా మంత్రి నారాయణను కలిసి సమస్యలు విన్నవించుకున్నారు. స్పందించిన మంత్రి గతంలో చేసిన పనుల బిల్లులు అన్ని నిధి పోర్టల్‌లో ఎక్కించాలని మంత్రి ఆదేశాలు ఇచ్చారు. దీంతో కాంట్రాకర్ల పెండింగ్ బిల్లులు నిధిపోర్టల్ లో ఎక్కించిన బిల్లుల ఆధారంగా విడతలవారీగా కాంట్రాక్టర్లకు డబ్బులు ఇస్తున్నారు. నంద్యాల మున్సిపాల్టీలో కాంట్రాక్టర్ల బిల్లులు నిధిపోర్టల్ ఎక్కించకపోవడంతో అయోమయపరిస్థితి నెలకొంది. నంద్యాల పట్టణంలో 2023లో కాంట్రాక్టరు సుమారు రూ.6కోట్ల పనులు చేసినట్లు సమాచారం. సదరు కాంట్రాక్టరు బిల్లులు నిధిపోర్టల్ ఎక్కిస్తే సమస్యలు తీరుతాయని విన్నవించుకున్నా ప్రయోజనం శూన్యం. దీంతో గతంలో పోటీపడే మున్సిపాల్టీలో కాంట్రాక్టు పనులు చేసేవారు ప్రస్తుతం పనులు మాకొద్దు అంటూ దూరమయ్యారు. మంత్రి ఎన్ఎండి.ఫరూక్ ప్రాతినిధ్యం వహిస్తున్న నంద్యాల ప్రాంతంలో అధికారులు మొండి వైఖరిని వీడి కాంట్రాకర్లను ఆదుకోవాలని పలువురు సూచిస్తున్నారు. సకాలంలో బిల్లులు ఎక్కించకపోతే మున్సిపల్‌శాఖామంత్రి నారాయణ, మంత్రి బిసి.జనార్ధనరెడ్డి, ఎంపి బైరెడ్డిశబరిలను కలిసేందుకు సిద్ధమవుతున్నారు. నూతన కమిషనర్ శేషన్న కాంట్రాకర్ల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పోలీసుల అరాచకం ..?

**(మొదటి పేజీ తరువాయి ) :** అది పూర్తిగా అక్రమ నిర్బంధమేనని చెప్పవచ్చు. దేవేంద్ర నాయక్ ను తీసుకెళ్లిన పోలీసులు తీవ్రంగా కొట్టారని చెబుతున్నాడు. ఆ దెబ్బలకు అతని కుడి మోకాల్లో లిగ్మెంట్ కట్ అయిందని.. అంతేగాక శరీరంలో అంతర్గత గాయాలయ్యాయని బాధితుడు చెబుతున్నాడు. పోలీసులు కొట్టిన తర్వాత డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్ళగా.. అక్కడ కూడా పోలీసులు అడ్డుకున్నారని చెబుతున్నాడు. అక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటే... ఎమ్ ఎల్ సీ (మెడికో లీగల్ కేసు) నమోదు చేస్తారు. కావున అక్కడ చికిత్స చేయించుకోవద్దంటూ తరిమేశారట. దీంతో సదరు బాధితుడు కర్నూలు సర్వజన వైద్యశాలలో చేరి పోలీసులు కొట్టారని మెడికో లీగల్ కేస్ మేరకు వైద్యం చేయించుకున్నాడు. తర్వాత సర్జరీ అవసరం కావడంతో మరో ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి అక్కడ మోకాలుకు ఆపరేషన్ చేయించు కున్నాడు.ఈ వ్యవహారంలో నాయక్‌ను స్టేషన్ కు తీసుకు వెళ్లినప్పుడు అతని కారు, మొబైల్ ఫోన్ ను పోలీసులు స్టేషన్లోనే ఉంచుకున్నారట. ఆ విషయంపై బాధితులు సంబంధిత కోర్టును ఆశ్రయించారు. కోర్టు అడ్వకేట్ కమిషన్ ద్వారా సెర్చ్ చేయించారు. అయితే పోలీస్ స్టేషన్ లో కానీ, స్టేషన్ ప్రాంగణంలో గాని మొబైల్ ఫోన్, కారు కనిపించలేదు. దీంతో బాధితుడిని పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లిన ఆరవ తేదీ రాత్రి నుంచి ఏడవ తేదీ వరకు సీసీటీవీ ఫుటేజ్ తెప్పించాలని కోర్టును కోరారు. ఆ మేరకు కోర్టు సీసీటీవీ ఫుటేజ్ సమర్పించాలని పోలీసులను ఆదేశించింది. అయితే తమ వద్ద సీసీ కెమెరాలు పనిచేయట్లేదు అని సమాధానం ఇచ్చారు. దీంతో బాధితులు ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయడంతో పాటు.. కోర్టులలో ప్రైవేటు కంప్లైంట్లు దాఖలు చేశారు. ఆ మేరకు ఎస్టీ కమిషన్ నుంచి పోలీస్ ఉన్నతాధికారులకు సంబంధిత ఆదేశాలు వచ్చాయి. గత నెల ఆరవ తేదీన సంఘటన జరిగి కోర్టులతో పాటు, ఎస్టీ కమిషన్ నుంచి పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు వచ్చినప్పటికీ... సదరు వ్యవహారంపై ఇప్పటివరకు ఎలాంటి విచారణ గాని.. ఎలాంటి చర్యలు గాని తీసుకోలేదు. ఇందులో పోలీసు ఉన్నతాధికారులు సైతం సదరు పోలీసులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికే వారిపై చర్యలు తీసుకుని ఉంటే తనకు కనీసం న్యాయం జరిగేది అంటున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుండా.. వారికి మద్దతు ఇవ్వడంతో తనను బెదిరించేందుకు మరో మారు హాస్పిటల్ కి వచ్చారని చెబుతున్నాడు. హాస్పిటల్ కి వచ్చి కోర్టులో వేసిన ప్రైవేట్ కంప్లైంట్ విత్ డ్రా చేసుకోవాలని లేని పక్షంలో మరో నాలుగు తప్పుడు కేసులు పెట్టి పెడతామని బెదిరించినట్లు దేవేంద్ర నాయక్ చెబుతున్నాడు. అసలు తనను ఎందుకు కొట్టారో కారణం చెప్పకపోగా న్యాయం కోసం పోరాడుతున్న తనను మరో మారు తప్పుడు కేసులలో ఇరికిస్తామని బెదిరించడం ఎంతవరకు సమంజసమంటున్నారు. ఇప్పటికైనా తనకు జరిగిన అన్యాయంపై ఉన్నతాధికారులు స్పందించి సదరు పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నాడు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే తనపై మరోమారు దాడి జరిగే అవకాశం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. కాగా తనకు జరిగిన అన్యాయంపై ఖచ్చితంగా న్యాయపోరాటం చేస్తానని.. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండి న్యాయ పోరాటం చేయాలా.. లేక ఆంధ్ర ప్రదేశ్ పోలీసు వ్యవస్థ పై భయంతో పక్క రాష్ట్రానికి పారిపోయి న్యాయపోరాటం చేయాలనే విషయంపై త్వరలో నిర్ణయం తీసుకుంటానని చెప్తున్నాడు. ఏది ఏమైనా ప్రజలు పోలీసులకు భయపడి పక్క రాష్ట్రాలకు పారిపోతామని చెప్పడం పోలీస్ శాఖకే కాదు.. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా తీవ్ర అవమానమేనని ప్రజాసంఘాలు బహిరంగంగా విమర్శిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ప్రభుత్వం స్పందించి ఖచ్చితమైన విచారణతో తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకొని ప్రజలలో పోలీస్ శాఖ పై నమ్మకం పెంచడంతోపాటు... ప్రభుత్వంపై విశ్వాసం పెరిగేలా పనిచేయాలని ప్రజా సంఘాల నాయకులు సూచిస్తున్నారు

## బంగారం రేటు పెరగడంతో రోడ్డున పడ్డ స్వర్ణకారుల కుటుంబాలు



**చాగలమర్రి, జూన్ 19, ప్రభాతవార్త:**
బంగారం ధరలు 35నుంచి 40శాతం పెరుగడంతో రాష్ట్రంలో స్వర్ణకారులు 1.62వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని జాతీయబిసి సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి, ఢిల్లీ ఇంచార్జి, రాష్ట్రస్వర్ణ కారులసంఘం అధ్యక్షులు కరివేనమాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక డాబా సమీపంలో చాగలమర్రి స్వర్ణకారులతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో రెడీమేడ్ జువెలరీ షాపులు ఎక్కువ కావడం వల్ల స్వర్ణకారులకు పనిలేకుండ పోయిందన్నారు. మొత్తం 1.52 సంఘాలు ఉన్నాయని, అందరికీ పని కలి ్పంచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్న సన్న స్వర్ణకారు బంగారు వ్యాపారస్తులు పనులు లేక రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం చొరవ చూపి రాష్ట్ర స్వర్ణకారుల సంఘం కార్పొరేషన్ ఏర్పాటుచేసి వారిని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర స్వర్ణకారుల సంఘంలో చాగలమర్రిలో 17మంది సీనియర్ సభ్యులున్నారన్నారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా బంగారం ధరలు పెరగడంతోనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. బంగారు రేట్లు పెరిగిన తర్వాత రెడీమేడ్ షాపుల వద్దనే కొంటున్నారే కాని వ్యాపారస్తుల దగ్గర ఎవరు కొనడం లేదని తెలిపారు. దీనివల్ల స్వర్ణకారుల సంఘాల దుకాణాలు వెలవెలబోతున్నాయన్నారు. స్వర్ణకారులసంఘం సమస్యలపై నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. బంగారం రేట్లు దిగి వస్తేనే తప్ప స్వర్ణకారులు ముందుకు వెళ్లే పరిసి ్థతి కనబడట లేదన్నారు. ప్రత్యేకంగా ప్రభుత్వం స్వర్ణకారులపై దృష్టిపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పెంటర్ అధ్యక్షులు తాడికొండరంగబాబు, చాగలమర్రి స్వర్ణకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గైస్, సెక్రటరీ గౌస్, కోశాధికారి షాదిక్‌వల్లి, అబ్దుల్లా, పప్పిగౌస్, కె.అబ్దుల్లా, దాదాపీర్, బాబుద్దీన్, పాల్గొన్నారు.

## కలెక్టర్ దృష్టి.. మరలుస్తున్న.. డీఎంహెచ్చో..!

**(మొదటి పేజీ తరువాయి ) :** త్రిసభ్య కమిటీ సంబంధించి జిల్లా వైద్యశాఖ అధికారికి ఒక కమిటీ వేయమని అందులో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ వారికి ఆర్ డి ఓ మరియు పోలీస్ శాఖకు కేసు వివరాలు పంపించి క్షుణ్ణంగా పరిశీలించి నాకు పూర్తి నివేదిక ఇవ్వాలని దీనిపై కేసు కూడా కట్టవచ్చు అని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి 20 రోజులు గడుస్తున్నా అని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చాడు కేవలం డి సి హెచ్ ఓ మరియు ఆర్డిఓ వారికి మాత్రమే కేసుకు సంబంధించిన వివరాలు పంపించి పోలీసు వారికి ఎటువంటి వివరాలు పంపకుండా జిల్లా వైద్యశాఖ అధికారి శాంతి కళ కేసును పక్కదోవ పట్టిస్తుంది ఇదే విషయమై బాధితులు పోలీసు శాఖకు విచారణ నిమిత్తం కలువగా వారు మాకు ఇంతవరకు ఎటువంటి వివరాలు అందలేదు అని మీరు అక్కడి నుండి ఏదైనా కాపీ తీసుకుని వస్తే మేము కూడా విచారణ ప్రారంభిస్తామని చెప్పడం గమనార్హం మరి ఇదే విషయాన్ని డీఎంహెచ్ఓ శాంతి కలను బాధితులు అడుగగా అది నాకు సంబంధం లేదు నేను పంపించేశాను మీరు అక్కడే వెళ్లి మాట్లాడుకోండి అంటూ నిర్లక్ష్యపు సమాధానాలతో వారిని వేధిస్తుంది ఇవన్నీ చూస్తుంటే కేవలం ఇది ఈ సంఘటన కు సంబంధించి దోషులను తప్పించాలనే ఉద్దేశం జిల్లా వైద్యశాఖ అధికారి శాంతి కళ బలంగా ఉన్నట్టు అనిపిస్తుంది ప్రారంభం నుండి కేసును నీరుగాచే విధంగానే ప్రయత్నాలు చేస్తూ వస్తుంది రాను రాను కలెక్టర్ నుండి ఒత్తిడి ఎక్కువ అయ్యేసరికి ఇక్కడ కూడా తారుమారు చేసే విధంగా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ తప్పించే విధంగా ప్రయత్నించడంలో కలెక్టర్ ఆదేశాలను ఎంతలా బాధ్యత రహితంగా పనిచేస్తుందో తెలిసిపోతుంది

## టిబి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

–అదనపు డిఎం అండ్ హెచ్ఓ

**చాగలమర్రి, జూన్ 19, ప్రభాతవార్త:**



2027కల్లా టిబి వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా అదనపు డిఎం అండ్ హెచ్ఓ, టిబి నిర్మూలన ప్రత్యేక అధికారి శారదాబాయి తెలిపారు. గురువారం చాగలమర్రి పట్టణంలోని ప్రభుత ్వ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.అలాగే పట్టణంలోని మూడవ సచివాలయంలో జరుగుతున్న సంచారచికిత్స కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం, ధూమపానం సేవించే వారిని, 60 సంవత్సరాలు పైబడిన షుగర్ వ్యాధి గ్రస్తులు తక్కువ బరువు ఉన్నవారిని పరీక్షించి వారి గళ్లను ల్యాబ్‌కు పంపాలనా న్నరు. ప్రతి గ్రామంలో ప్రతి సంచార చికిత్స కార్యక్రమంంలో ఈ పరీక్షలు నిర్వహించాలన్నారు. ముక్తిభారత్ కార్యక్రమంలో భాగంగా ఈ చికిత్సలు నిర్వహించి 2027 నాటికల్లా పూర్తిగా టిబి వ్యాధిని నిర్మూలిస్తామన్నారు. ఇప్పటివరకు రెండు టిబి కేసులను గుర్తించామని, వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసి తగు సూచనలు, సలహాలు అందించామన్నారు. ఎఎన్ఎంలు, ఎల్‌హెచ్‌బిలకు, ఆశలకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంంలో డా.అంజలి, హెల్త్‌సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఎంఎల్‌హెచ్ సురేంద్రబాబు, ఆశలు, ఎఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## దోభీఘాట్లు లేక అవస్థల పడుతున్న రజకులు

**రుద్రవరం, జూన్ 19, ప్రభాతవార్త:**



గ్రామాల్లో ప్రతి ఒక్కరు మంచి దుస్తులను ధరించి గౌరవంగా తిరగాలంటే కాస్తోకూస్తో రజకుల కృషి అవసరమని మనకు తెలిసిందే. నాటి నుంచి నేటివరకు గ్రామాల్లో కులవృత్తినే నమ్ముకున్న రజకులు నేడు ఎన్నో ఇబ్బందులు, అవస్థలు పడుతున్నారు. నేటికి అనేక గ్రామాల్లో వందలాది రజక కుటుంబాలు గ్రామస్తుల బట్టలు ఉతికేందుకు దోభీఘాట్లులేక అవస్థలు పడుతూ వాగులను, వంకలను నమ్ముకుని అక్కడే బట్టలను ఉతికి రహదారులపై పంట మైదానాలపై ఆరబెట్టుకోవాల్సిన దుస్థితి



నెలకొంది. మండలంలోని మందలూరు, నరసాపురం, చిత్రేనిపల్లె, ఆలమూరు, రుద్రవరం, కోటకొండ, చిన్నకంబలూరు, పందిర్లపల్లె, పెద్దకంబలూరు, గ్రామాల్లో ఎన్నో రజక కుటుంబాలు గ్రామస్తుల బట్టలను ఉతుకుతూ జీవనం సాగిస్తున్నారు. కొన్ని ఏళ్లుగా తమకు బట్టలను ఉతికేందుకు దోభీఘాట్లను ఏర్పాటుచేయాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకున్నా ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారే తప్ప మాగోడును ఎవరు ఆలకించలేదని రజకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న తమకు బట్టలను ఉతికేందుకు గ్రామాల్లో దోభీఘాట్లు ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

## దళిత సర్పంచ్‌ని అవమానించిన ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

– వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కొట్టాల రాజు

**ఆలూరు, జూన్19, ప్రభాతవార్త;**



దళిత వర్గానికి చెందిన సర్పంచ్‌ను బహిరంగంగా అవమానించిన ఆదోని కూటమి ఎమ్మెల్యే పార్థసారథి, టీడీపీ నాయకురాలు గుడిసె కృష్ణమ్మలపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కొట్టాల రాజు డిమాండ్ చేశారు. గురువారం ఆలూరు ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆదోని మండలం ధణాపురం గ్రామంలో దళిత సర్పంచ్‌ను స్టేజ్ పైకి రమ్మన్నా, పక్కన ఉన్న గుడిసె కృష్ణమ్మ ఆయన ఎస్సీ అంటూ అవమానించేలా మాట్లాడడం తగదన్నారు. అవమానం జరుగుతున్నా కనీసం ఎమ్మెల్యే హోదాలో ఉన్న పార్థసారథి కనీసం గుడి కట్టపైకి ఎక్కించుకోకుండా వేదిక కిందనే నిల్చొబెట్టి మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. దళితులపై ఇంత చిన్నచూపా అని ప్రశ్నించారు. దళితుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. ఈ ఘటనను దళిత సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. దళిత సర్పంచ్‌కు జరిగిన ఈ అవమానంపై కూటమి ప్రభుత్వం స్పందించి ఎమ్మెల్యేపై పార్థసారథిపై చర్యలు తీసుకోవలన్నారు. ఇప్పటికైనా సర్పంచ్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు వీరాంజనేయులు, సోము, కళ్యాణ్ పాల్గొన్నారు.

## ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయాలి

**గోనెగండ్ల, జూన్, 19, ప్రభాతవార్త :**



గోనెగండ్ల మండలంలో ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ (ఫారెన్ కాంట్రీబ్యూషన్ రెగ్యూలర్ ఆక్ట్)ను పునరుద్ధరించాలని మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట అరగంట పాటు నిరసన చేపట్టారు.అంతకు ముందు బస్టాండ్ ప్రాంగణం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వేముగోడు బాబు భాస్కర్, చిన్నమరివీడు బజారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు విద్య, వైద్యం, గృహ నిర్మాణాలు, తాగునీటి వసతి వంటి వివిధ సేవలు అందిస్తున్న ఆర్‌డీటీ స ంస్థకు ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ అనుమతులు ఇవ్వాలని ఈ సేవా కార్యక్రమాలకు కావలసిన అవసరమైన నిధుల కొరత లేకుండా ఉండడానికి ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించాలని కోరారు.తహశీల్దార్ రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు.ఇందుకు స్పందించిన తహశీల్దార్ రాజేశ్వరి మాట్లాడుతూ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఒంటెదుదిన్నె సుధాకర్, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## 21న చేపట్టే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

– జిల్లా టూరిజం అధికారిణి విజయ పిలుపు




**దేవనకొండ, జూన్19, ప్రభాతవార్త;**
ఈనెల 21వ తేదీన మండలకేంద్రమైన దేవనకొండలో చేపట్టే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని జిల్లా టూరిజం అధికారిణి విజయ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుందన్నారు. యోగా దినోత్సవం రోజున పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొనేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రమణరావు, ఎంఈఓలు తిమ్మారెడ్డి, విజయ నిర్మలదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళీమోహన్, పంచాయతీ కార్యదర్శులు రాముడు, శివశంకర్, రఫీ, రాముడు, తులసి, మోహిని, సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదోని ఎమ్మెల్యే పై సీఎం చర్యలు తీసుకోవాలి



**గోనెగండ్ల, జూన్, 19, ప్రభాతవార్త :**
ధానాపురం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఎస్సీ కులమునకు చెందిన సర్పంచ్ కావడంతో సర్పంచ్ చంద్రశేఖర్‌ను వేదిక మీదకు పిలువ కుండా ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, టీడీపీ నాయకురాలు గుడిసెకృష్ణమ్మ అవమాన పరచారని వారిపై సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్, కిష్టన్న డిమాండ్ చేశారు.గురువారం వారు మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా బీజేపీ ప్రభుత్వం దళితుల పట్ల చిన్న చూపు చూస్తుందని వారి ఎదుగుదలను చూడలేక ఎప్పటికప్పుడు అణగతొక్కుతున్నారని వారు ఆరోపించారు.ఇందుకు నిదర్శనమే ధానాపురం సర్పంచ్ సంఘటన అని అన్నారు.ఈ నెల 16వ తేదిన ధానాపురం లో జరిగిన సమావేశంకు సర్పంచ్ చంద్రశేఖర్‌ను వేదిక మీదకు పిలిచి తాను ఎస్సీ అని తెలవగానే ఆగిపోవడం దారుణం అన్నారు.ఒక ప్రజాప్రతినిధి మరో ప్రజాప్రతినిధిని కులం కారణంగా అవమానించడం రాజ్యాంగం వ్యతిరేఖం అని వారన్నారు.అలాంటి ఎమ్మెల్యేలు పదవులలో కొనసాగే అర్హత లేదని వారన్నారు.ఈ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మప్ప, రంగస్వామి, నాగన్న, పాల్గొన్నారు.

## వరి, మొక్కజొన్న పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించాలి



**ఆత్మకూరు, జూన్19, ప్రభాతవార్త:**
వరి, మొక్కజొన్న పంటలో యాజమాన్య పద్ధతులు రైతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారి హేమలత అన్నారు. గురువారం మండల పరిధిలోని కరివేన, నల్లకాల్వ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న పంటలు కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రామాలు లీటర్ నీటికి కిలపి పిచికారి చేయాలని తెలిపారు. బెట్ట పరిస్థితులు రాకుండా 19.19.19 లేదా 10–0–45 ఐదు గ్రామాలు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. గ్రామాలలోని రైతులందరు తమ రైతు సేవా కేంద్రాల్లో పంట నమోదు, ఈకేవైసి తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. అధీకృత లైసెన్సు ఉన్న డీలరు దగ్గర విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తీసుకోవాలని సూచించారు. రసీదు నందు లాట్ నెంబరు, తయారి తేదీ, గడువు తేది, డీలర్ సంతకంతో తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ టెక్నికల్ అసిస్టేంట్ కలాం, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, రైతు సేవ కేంద్ర సిబ్బంది శివశంకర్ నాయక్, కావ్య, రైతులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ సేవలు కొనసాగించేలా చూడాలి

– ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ నిలిపివేయడం తగదు




**కౌతాళం, జూన్19, ప్రభాతవార్త;**
ఆర్డీటీ సంస ్థ చేసే కార్యక్రమాలపై కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ నిలిపివేయడం తగదని, ఆర్డీటీ సేవలు కొనసాగించేలా చూడాలని ఆర్డీటీ సీడీసీ నాయకులు, దళిత సమాఖ్య నాయకులు విజయ్‌కుమార్, అవతారం అన్నారు. ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా గురువారం కౌతాళంలో సీడీసీ లీడర్లు, ప్రజలు ఎత్తున తరలివచ్చి ఆర్డీటీ సంస ్థ చేసే కార్యక్రమాలపై కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ నిలిపివేయడం తగదని, వెంటనే పున:రుద్ధరించేలా చూడాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెన్యూవల్ కోసం ప్రధాని దృష్టికి చేరేంతవరకు పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ లీడర్లు, సర్పంచ్‌పాల్, జైభీమ్‌అధ్యక్షులు అవతారం, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు ఆనంద్, మురళి, ముఖేష్, గుడుకంబాలి, మారెప్ప, సులేకేరి, లింగాలదిన్నె, నాగరాజు, ఎరిగేరి చిన్న, రౌడూరు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– డాక్టర్ వసంత

**మంత్రాలయం, జూన్19, ప్రభాతవార్త;**



టీబీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు వసంత, టీబీ సూపర్‌వైజర్ మల్లికార్జున, చాంద్ అన్నారు. గురువారం మండలంలోని కచ్చాపురం పరిధిలోని రాంపురం గ్రామంలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని డాక్టర్ వసంత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధిఆరిని వసంత మాట్లాడుతూ ఎక్కువ కాలం జలుబు, దగ్గు, గల్లులో రక్తపుచారలు పడితే వెంటనే గల్ల పరీక్ష చేయించుకోవాలన్నారు. టీబీ సోకిన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం, మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అనంతరం 69 మందికి గళ్ల పరీక్ష, ఎక్స్‌రేను తీశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ, ఆశావర్కర్లు పాల్గొన్నార్లు.

## రేగడగూడురులో పొలం పిలుస్తోంది



**వెలుగోడు, జూన్ 19, ప్రభాతవార్తః**
వెలుగోడు మండలంలోని వేల్పనూరు గ్రామంలో గురువారం వ్యవసాయఅధికారి స్వాతి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు విత్తనశుద్ధి చేసుకోవడం ద్వారా పంటలు వేసిన నెలరోజుల వరకు ఎలాంటి తెగులు, మరియు పురుగుల బారి నుండి కాపాడుకోవచ్చున్నారు. అలాగే అవసరమైన మేరకు పిచికారి మందులు వేసుకొని పంట సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చున్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుంకన్న, విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## నేడు దళిత గిరిజన ఆత్మగౌరవ ర్యాలీ

**ఆదోనిలీగల్, జూన్19, ప్రభాతవార్త;**
ఆదోని డివిజన్ ధణాపురం గ్రామంలో సర్పంచ్ చంద్రశేఖర్ పట్ల కులవివక్షత చూపిన ఎమ్మెల్యే పార్థసారథి, టీడీపీ నాయకురాలు గుడిసె కృష్ణమ్మల తీరుకు నిరసనగా శుక్రవారం దళిత గిరిజన ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రాయలసీమ రీజినల్ ఇన్‌చార్జి నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నాయకులు మోపిరి సూర్య ఎరుకుల తెలిపారు. ఈ ర్యాఈల ఉదయం 9 గంటలకు మున్సిపల్ గ్రౌండ్ నుంచి ప్రారంభమవుతుందన్నారు. దళిత గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీగా డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి నినాదాలతో చేరుకుంటుందన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్‌కు, ఇస్పీ పోలీస్‌స్టేషన్ వారికి వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు.

## విద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన పెండేకంటి వెంకట సుబ్బయ్య



**బనగానపల్లి జూన్ 19, ప్రభాతవార్త :** కేంద్ర హోం శాఖ మాజీ మంత్రి, మాజీ గవర్నర్ పెండేకంటి వెంకటసుబ్బయ్య పేదలు .. విద్యా, వ్యవసాయ రంగాలలో రాణించేందుకు విశేష కృషి చేశారని వాసవి విద్యాసంస్థల సీఈవో పెండేకంటి బాలాజీ అన్నారు. పెండేకంటి వెంకటసుబ్బయ్య 104 వ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ పాణ్యం వసుంధర రచించిన "రాజనీతి ఘనపాటి పెండేకంటి" పేరుతో ఆయన జీవిత చరిత్ర విశేషాల పుస్తకావిష్కరణ కార్యక్రమం బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేటలో ఉన్న పెండేకంటి పబ్లిక్ స్కూల్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బాలాజీ మాట్లాడుతూ సామాన్యులకు విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు వాసవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలు ఆయన ఏర్పాటుచేసి ఈ ప్రాంత ప్రజలకు విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. కుటుంబంలో ఒక వ్యక్తి చదువుకుంటే మొత్తం ఒక జనరేషన్ అంతా అభివృద్ధి చెందుతుంది అన్న ఉద్దేశంతో పెండేకంటి వెంకటసుబ్బయ్య గారు విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. పెండేకంటి పబ్లిక్ స్కూల్ నందు ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచిత వసతితో విద్యను అందించేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారని తెలిపారు. అలాగే వ్యవసాయ రంగంలో వస్తున్నటువంటి విప్లవత్మక మార్పుల వల్ల ఈ ప్రాంత రైతులు వెనుకబడి పోకూడదు అన్న సదుద్దేశంతో, రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారని బాలాజీ తెలిపారు. బనగానపల్లి పట్టణ సమీపంలో ఉన్నటువంటి 75 ఎకరాల సొంత పొలాన్ని ఈ సంస్థకు కేటాయించి వ్యవసాయ రంగ పరిశోధనలకు కృషి చేసే విధంగా తీర్చిదిద్దారని ఆయన తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ఇప్పటిదాకా ఎంతో మంది రైతులు సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు పొందుతూ ఆధునిక వ్యవసాయంపై అవగాహన పెంచుకుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన ఏర్పాటు చేసిన విద్యాసంస్థలు గాని కృషి విజ్ఞాన కేంద్రం గానీ సేవలు కొనసాగిస్తాయని పెండేకంటే బాలాజీ తెలిపారు. పెండేకంటి పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ రేడియో వ్యాఖ్యాత డాక్టర్ జాగర్లమూడి శ్యామసుందర్ శాస్త్రి, హనుమంతరావు ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు పార్థసారథి, డాక్టర్ శ్రీనివాసులు, పూర్వ విద్యార్థులు నాగరాజు, పెండేకంటి రమన్ కుమార్, సిహెచ్ రాఘవేంద్ర, ఎన్నారై శ్రీధర్, బుడ్డా శ్రీకాంత్ రెడ్డి, భూమా జగన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**కర్నూలు, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి**



రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో చైతన్య కళాశాల వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఎఐఎస్ఎఫ్ నాయకులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ అరికట్టాలని గురువారం ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోచైతన్య విద్యాసంస్థల దగ్గర నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్య మాఫియా, ఫీజుల దోపిడీ పుస్తకాల వ్యాపారం అరికట్టాలని, విజయవాడ పట్టణంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సాయికుమార్‌పై పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ యాజమాన్యులు దాదాపు 90శాతం పైగా ఎన్‌డిఏ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులవే ఉంటే ప్రభుత్వ విద్యాసంస్థలు ఎలా అభివృద్ధి చెందుతాయని ప్రశ్నించారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి ఆమేరకు పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండుచేశారు. చైతన్య, నారాయణ, ఎస్సార్, బాష్యం విద్యాసంస్థలు మాప్రభుత్వానివే, రాష్ట్రంలో ఏ విద్యాసంస్థలు తీసకున్నా ఎనీ ్డ ఏ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులవే అన్నారు. పుస్తకాల వ్యాపారం చేయకూడదని ఉన్నప్పటికి కార్పొరేట్ విద్యాసంస్థలు అమ్ముతున్నాయని మండి పడ్డారు. విద్యమాఫియా అరికట్టాలని, విద్యాదోపిడీ ఆపాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఎఐఎస్ఎఫ్ నాయకులపై దాడి చేసి అరెస్టు చేయడం దారుణమన్నారు. దాడిచేసిన ఎస్ఐ శంకర్, కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయాలని డిమాండుచేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.అభి, సి.అశోక్, నగర నాయకులు ఎస్.అఖిల్‌దేవా, పవన్, నాని, సఫన్, కార్తీక్, హరి, లిఖిత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు పెద్దపీట టిడిపితోనే సాధ్యం

**– టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్**

**నంద్యాల, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి**



విద్యకు పెద్దపీట వేయడం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి. ఫిరోజ్ అన్నారు. గోస్పాడు మండలం జూలేపల్లి గ్రామంలో థాంక్యూ సిఎం సార్ అంటూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మంత్రులు నారాలోకేష్, ఎన్ఎండి.ఫరూక్‌ల చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. అనంతరం తల్లి ఖాతాలో పడిన రూ.13వేలను తల్లిదండ్రులకు ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ హామీలను అమలు చేస్తుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఆపార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్‌సిక్స్ పథకాల అమలులో భాగంగా తల్లికి వందనం పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఫిరోజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సలిపెల ఓబుల్‌రెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులశీశ్వరరెడ్డి, భాస్కరెడ్డి, జి.మనోహర్‌రెడ్డి, ఎం.సుబ్బారావు, రవి, మహేష్, ఫరూక్, హుసేన్, మనోహర్, సుబ్బయ్య, గోస్పాడు మండల టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాణ్యం సిమెంట్ ప్యాక్టరీని పునఃప్రారంభించేలా చేస్తాం

**– అవసరమైతే మంత్రి నారా లోకేష్‌ను రప్పిస్తాం : ఎమ్మెల్యే కోట్ల**



**బేతంచెర్ల, జూన్ 19, ప్రభాతవార్తః** ప్రముఖ పాణ్యం సిమెంటు ఫ్యాక్టరీని పునః ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించడంతో పాటు అవసరమైతే మంత్రి నారా లోకేష్‌ను బేతంచెర్లకు రప్పించడానికైనా వెనుకాడేది లేదని కార్మికులు ఏవరు అందోళన చెందవద్దని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి భరోసా ఇచ్చారు. పాణ్యం సిమెంటు ఫ్యాక్టరీ పునఃప్రారంభించాలని గత కొద్ది రోజులుగా ఫ్యాక్టరీ నిరసన దీక్షలు చేపట్టిన కారి ్మకులు గురువారం బేతంచెర్ల పాతబస్టాండ్‌లో రాస్తారోకో నిర్వహిస్తు ఆందోళన చెపట్టారు. ఈకార్మికులకు సిఐటియు, ఏఐటియుసి ఇతర కార్మికసంఘాల ప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు మద్దతును తెలియజేయడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారవేదికకు హాజరవుతున్న ఎమ్మెల్యే పాణ్యం సిమెంట్ కార్మికుల అందోళన వద్దకు చేరుకొని ఎట్టి పరిస్థితుల్లోను పాణ్యం సిమెంటు ఫ్యాక్టరీని పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి నారా చంద్రబబు నాయుడుతో ఫ్యాక్టరీ పునఃప్రారంభం కోసం చర్చించి అందులో పనిచేసే కార్మికుల కుటుంబాల కష్టా నష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అంతేకాక అవసరమైతే యువనేత రాష్ట్రమంత్రి వర్యులు నారా లోకేష్‌ను పాణ్యం సిమెంటు ఫ్యాక్టరీ వద్దకు రప్పించి కార్మికుల సమస్యలు పరిష్కరించేలా కృషిచేస్తామని ఎమ్మెల్యే కోట్ల కార్మికులకు భరోసా ఇచ్చారు కార్మికులు ఏవరు అందోళన చెందవద్దని యాజమాన్యం దిగి వచ్చేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో కార్మికులు అందోళనను విరమించుకున్నారు. నిరసన కార్యక్రమంలో కార్మిక నాయకులు మోజేష్, రామసుబ్బయ్య, రాముడు, నాగరాజు, మద్దయ్య, శ్రీనివాసులు, కృష్ణా ఇతర కార్మిక సంఘాల నాయకులు, యల్లయ్య, వెంకటేశ్వర్లు, తిరుమలేష్, వామపక్షాల నాయకులు భార్గవ్, అధిక సంఖ్యలో కార్మిక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ కరెంట్ పోల్‌కు ఢీ..

**– ఒకరు మృతి, మరోకరికి గాయాలు**



**ఆళ్లగడ్డ, జూన్ 19, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పరిధిలో చింతకుంట నుండి ఆళ్లగడ్డ వైపు గురువారం ఇద్దరు వ్యక్తులు బైక్‌లో వస్తు కరెంట్ పోల్‌ను ఢీకొట్టగా ఒకరు మృతి చెందారు. మరోకరికి తీవ్రగాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళ్లితే ఆళ్లగడ్డకు చెందిన షేక్ షరీఫ్ (48) అతని మిత్రుడు రాధ కృష్ణతోకలిసి బైక్‌పై చింతకుంట్లకు పని నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా బైపాస్ ఓవర్ బిడ్జి సమీపంలో పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న కరెంట్ పోల్‌కు ఢీకొట్టారు. షేక్ షరీఫ్ తలకు బలమైన గాయం కలిగి అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితోపాటు ఉన్న రాధకృష్ణకు తీవ్రగాయాలు తగిలి ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం నంద్యాలకు తరలించారు. మృతుడు షేక్ షరీఫ్‌కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడు సొంత ఊరు సంజామల మండలం పేరుసోముల గ్రామవాస్తవ్యులు అయితే వ్యాపార నిమిత్తం ఆళ్లగడ్డ స్థిరపడ్డారు. కూరగాయల వ్యాపారం చేసేవారని కుటుంబ యజమాని మృతిచెందడంతో కుటుంబ సభ్యులు లబో దిబో మని రోధిస్తున్నారు. పట్టణ ఎస్ఐ నగినా తమ సిబ్బందితో కలిసి మృతదేహాన్ని పంచనామ నిర్వహించి పోస్టుమార్టంకు అప్పగించారు.

## రోడ్డు ప్రమాదంలో డిఐపిఆర్ సిబ్బంది బి.నాగరాజు మృతి

**– సంతాపం తెలిపిన జిల్లా కలెక్టర్**

**నంద్యాల, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి**



మిడుతూరు మండలం రోళ్లపాడు మలుపు వద్ద గురువారం ఉదయం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో నంద్యాల జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ కార్యాలయపు ఆఫీస్ సబార్డినేట్ బి.నాగరాజు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించాలని డిపిఆర్ఓ, నందికొట్కూరు తహశీల్దారును కలెక్టర్ ఆదేశించారు. డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది నాగరాజు మృతిపట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తమ సంతాపాన్ని తెలియజేశారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**కర్నూలు విద్య, జూన్ 19,ప్రభాతవార్తః**



యోగా చేయడం ద్వారా స్త్రీం, పరుషులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతున్నారని ఖచ్చితంగా ప్రతి ఒక్కరు రోజు యోగా సాధన చేయడం ప్రారంబించాలని క్లస్టర్ యూనివర్శిటి రిజిష్టర్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. క్లస్టర్ యూనివర్శిటి ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా కళాశాల అవరణలో మొక్కలు నాటారు. అనంతరం రిజిష్టర్ డా.కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాలను మెరుగుపరచాలని సదుద్దేశంతోనే యోగా సాధన మే 21 నుండి జూన్ 21 దాదాపు నెల రోజులుగా అన్ని ప్రభుత్వ శాఖల్లో యోగా సాధన చేస్తుందని ఇది అందరికి శుభపరిణామం అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. ఈనెల 21న జరిగే 11వ అంతర్జాతీయయోగా దినోత్సవంలో పాల్గొని కార్యక్రమాని విజయవంతం చేయాలన్నారు. ప్రిన్సిపాల్ డా.ఇందిరాశాంతి మాట్లాడుతూ యోగా సాధన అనేది వయసుతో సంబంధం లేదని చిన్న పిల్లల నుండి పెద్ద వయసు వారు కూడ ప్రతిఒక్కరు యోగా సాధన చేయవచ్చని తెలిపారు. యోగా సాధన చేయడం ద్వారా మానవజీవితంలో ఆరోగ్యపరంగా సమూల మార్పులు వస్తాయని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో సిల్వర్ జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి శ్రీనివాస్, కెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె వెంకటరెడ్డి వైస్ ప్రిన్సిపాల్స్ డా.ప్రసాద్‌రెడ్డి, డా. జి రంగారెడ్డి, డా.హేమంత్, డా.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులో రాణించాలి

**చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**

**– ఎమ్మిగనూరు డీయస్పీ ఉపేంద్రబాబు**



**కౌతాళం, జూన్19, ప్రభాతవార్త;** విద్యార్థులు చదువులో రాణించాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ఎమ్మిగనూరు డీయస్పీ ఉపేంద్రబాబు అన్నారు. గురువారం మండలంలోని హాల్వి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలబాలికలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు. చెడు అలవాట్లకు లోనుకాకూడదన్నారు. చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. సెల్‌ఫోన్‌కు, టీవీలకు దూరంగా ఉండాలని, వాటి నుంచి మంచి విషయాలను మాత్రమే గ్రహించాలన్నారు. అనంతరం రౌడూరు, నదిచాగి ఫ్యాక్షన్ గ్రమాల పికెట్లను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌతాళం యూపీఎస్ సీఐ అశోక్‌కుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరంపై దాడులు

**– 450 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం: ఎక్సైజ్ సీఐ**

**ఆదోనిలీగల్, జూన్19, ప్రభాతవార్త;**



నవోదయం 2.0లో భాగంగా గురువారం ఆదోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రణమండల కొండల్లో 450 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, 20 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ తెలి పారు. ఆదోని పట్టణంలోని వాల్మీకినగర్‌కు చెందిన బోయ కార్తీక్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారు చేసినా, అమ్మినా, సరఫరా చేసినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

## హృదయ విధారకం..!

**: విద్యుత్ పనులు చేస్తు -కాలుజారి కింద పడి కూలీ మృతి**



**గోనెగండ్ల,జూన్,19,ప్రభాతవార్త** మండల పరిధిలోని కులుమాల గ్రామంలో విద్యుత్ పనులు చేస్తు ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి గోనెగండ్లకు చెందిన కడపల బోయ చంద్రశేఖర్(30) మృతి చెందాడు. మండల కేంద్రమైన గోనెగండ్లకు చెందిన బోయ కడపల వెంకటేష్ కుమారుడు బోయ కడపల చంద్రశేఖర్ కూలీ పనులు చేస్తు జీవనం సాగించేవాడు. చంద్రశేఖర్‌కు భార్య భారతి ఒక కుమారుడు ఉన్నారు. ప్రస్తుతం భార్య గర్భవతి, కుటుంబ పోషణ నిమిత్తం గత కొన్నేళ్లుగా విద్యుత్ పనుల నిమిత్తం ప్రతి రోజు స్థంభాలు ఎత్తడం విద్యుత్ వైర్లు లాగడం వంటి పనులకు వెళ్లేవాడు. ప్రతి రోజు మాదిరే గురువారం కూడా మండల పరిధిలోని కులుమాల గ్రామ శివార్లలో రైతు పొలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసే పనుల నిమిత్తం విద్యుత్ స్థంభం ఎక్కాడు అయితే అదే ప్రాంతంలో 11కేవీ వైర్ ఆ ప్రాంతంలో ఉంది. ఆ ప్రాంతంలో చంద్రశేఖర్ విద్యుత్ స్థంభం ఎక్కాడు స్థంభం పై నుంచి ప్రమాదవశాత్తు జారి స్థంభం కింద ఉన్న ట్రాక్టర్ ట్రాలీ పై పడ్డాడు, దీంతో చంద్రశేఖర్ తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతికి సంబందించిన విచారణ జరుపుతున్నారు. 11కేవీ విద్యుత్ తీవ్రత కారణంగా కింద పడ్డాడా లేక ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డాడా అన్నది పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. అయితే మృతుడి బందువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని సీఐ విజయభాస్కర్ తెలిపారు.

## ఆటో బోల్తా-ఇరువురికి గాయాలు

**రుద్రవరం, జూన్ 19, ప్రభాతవార్త**



మండల పరిధిలోని చిన్నకంబలూరు మెట్ట సమీపంలో శిరువెళ్లకు వెళ్లే రహదారి గుంతలమయం కావడంతో గురువారం ఆటో అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో ఇరువురికి గాయాలైనాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## కర్నూలు డిసిసి అధ్యక్షులుగా గుప్తను నియమించాలి

**: మాజీ మంత్రి మూలింటి మారెప్ప**

**కర్నూలు, జూన్ 19, ప్రభాతవార్త :**



కర్నూలు డిసిసి అధ్యక్షులుగా కొత్తూరు సత్యనారాయణ గుప్తను నియమించాలని మాజీ మంత్రి మూలింటి మారెప్ప డిమాండ్ చేశారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో తెలుపుతూ జర్నలిజంలో ఎంతో అనుభవాన్ని గడించి కాంగ్రెస్ పార్టీలో చేరి తనదైన శైలిలో ఎంతోమందినీ పార్టీలో చేర్చుకుంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న వ్యక్తి అని తెలిపారు. రాయలసీమ ప్రాంత వెనుకబాటు తనాన్ని గుర్తించి అనేక పోరాటాలు చేశారని ఆయన తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటే డిసిసి అధ్యక్షులుగా ఉద్యమ స్ఫూర్తితో కలిగిన వారిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. కొంతమంది పార్టీలో ఉంటూ పార్టీని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, గ్రూపు రాజకీయాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. అన్ని కులాలు , మతాలు ఒక్కటే అన్న భావనతో ఉన్న కొత్తూరు సత్యనారాయణ గుప్తాను కర్నూలు డిసిసి అధ్యక్షులుగా నియమించాలని ఈ విషయంపై తాను అధిష్టానాన్ని( శ్రీమతి సోనియాగాంధీ) కి కూడా లేఖ రాస్తానని ఆయన తెలిపారు. వారి తండ్రి కూడా సామాజిక స్పృహతో ఉండేవారని, గతంలో కర్నూలు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కూడా విధులు నిర్వహించిన సందర్భం ఉందన్నారు. ఆర్యవైశ్యులు కూడా రాజకీయంగా ఎదిగే సత్తా ఉందని మహాత్మా గాంధీ, రోశయ్య లాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీకి ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు.

## ఆర్‌డిటీని కాపాడుకోవాలి..!

**– సేవలు సజావుగా సాగేలా చూడాలి..**
**– ఎఫ్‌సీఆర్‌ఏను రెన్యూవల్ చేయాలి..**
**– ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ, ధర్నా..**

**కోసిగి, జూన్ 19, ప్రభాతవార్త**



కరువు పీడిత ప్రాంతమైన అనంతపురం, కర్నూలు జిల్లాలకు స్వచ్ఛందంగా సేవలందించిన ఆర్‌డిటీ నేడు ప్రమాదంలో పడిందనిఈ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని వివిధ ప్రజా సంఘాల నేతలు పేర్కొన్నారు..గురువారం కోసిగిలోని వైఎస్సార్ సర్కిల్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించి, కార్యాలయం ముందు ధర్నాను నిర్వహించారు..అనంతరంఈ ధర్నాను ఉద్దేశించి ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఈరేష్, దళితల నాయకులు ప్రకాష్, మొండి నరసింహులు మాట్లాడుతూ ఆర్డీటీకి ఒక మతం, ఒకప్రాంతం అనేది లేకుండా సేవలు అందించడం జరిగిందన్నారు.. ముఖ్యంగా కరువు పీడిత ప్రాంత పేద ప్రజల అభ్యున్నతి కోసం రూరల్ డెవలప్‌మెంట్‌ట్రస్ట్(ఆర్‌డిటీ) అహర్నిశలు కృషి చేస్తోందన్నారు.. దశాబ్దాలుగా మానవత్వంతో సేవలు అందిస్తున్న ఆర్డీటీ నేడు ప్రమాదంలో పడిందన్నారు.. ఇటీవలకేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ(ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ అథారిటి)రిజిస్ట్రేషన్‌ను పునరుద్దరించకపోవడంతో ఆర్డీటిపై ఆధారపడిన ఎంతోమంది జీవితాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.. దేశ ప్రధాని మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబులు చొరవ తీసుకుని ఆర్డీటీ సేవలుపునరుద్దించేలా చూడాలన్నారు.. ప్రస్తుతం కేంద్రంలో మోడీ తీసుకున్న చర్యలతో ఆర్డీటి సంస్థ మనుగడ కొనసాగలేని పరిస్థితి ఏర్పడిందన్నారు..తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేసి ప్రజానీకాన్ని, విద్యార్థులను కాపాడుకోవాల్సి బాధ్యత అందరిపై ఉందివారు తెలిపారు..2009లో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కన్నుమూసాక ఎంతో మంది పేద ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారని ఆర్డీటి సంస్థ విద్యమహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, సమాజ ఆరోగ్య కోసం క్రీడల ద్వారా మహిళలను, విద్యార్థులను ఎంతో ప్రోత్సాహిస్తుందన్నారు.. వీరి నేతృత్వంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు అన్ని ప్రభుత్వ సంస్థల మన్ననలను పొందిందన్నారు..ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీసామాజిక వర్గాల ప్రజలకు ఒంటరి మహిళలకు, వింతతువులకు ఎనలేని సేవలను అందించి మంత్రాలయం నియోజక వర్గంలో సుమారు 556 ఇండ్లుకట్టించి ప్రతతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించే దిశగా కృషి చేసిన ఆర్డీటిని కాపాడుకోవాలని కోరారు..ఈలాంటి సంస్థకు వస్తున్న నిధులను కేంద్రప్రభుత్వం నిలుపుదల చేయడం విచారకరమన్నారు.. వెంటనే ఆర్డీటీ సంస్థను యధావిధిగా కొనసాగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుతా ్వలు కృషి చేయాలనివారు డిమాండ్ చేసారు.. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రెవెన్యూ సిబ్బంది శ్రీనివాసులకు అందించారు.. ఈ కార్యక్రమంలో కోసిగి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

## మిఠాయి దుకాణం యజమాని మనసు కూడా స్వీటే

**నందికొట్కూరు,జూన్ 19,ప్రభాతవార్త:**

ప్రజలకు మిఠాయిలు అమ్మడమే కాదు తన మనసు కూడా స్వీటే అని షేక్ అన్వర్‌బాష తనకు దొరికిన రూ.లక్ష 12వేలు భాధితునకు అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. గత రాత్రి 10 గంటల సమయంలో ముచ్చుమర్రి గ్రామానికి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతు ఒక కవరును మిఠాయి దుకాణం సమీపంలో పడవేసుకొని వెళ్ళి పోయాడు, కవరు పడి ఉండడాన్ని గమనించన మిఠాయి దుకాణం యజమాని దానిని తీసుకొని అందులో రూ. లక్ష 12వేలు, ఆధార్ కార్డు ఉండడాన్ని గమనించి తన పక్కషాపు యజమాని చింతా విజ్జితో కలిసి పోలీసు స్టేషన్‌కు వెళ్ళి వారికి అప్పగించాడు. దీంతో పోలీసులు ఆధార్‌కార్డు ఆధారంగా గుంత విజయకుమార్‌కు సమాచారం ఇచ్చి అతనికి నగదు అందజేశారు. పెద్ద మొత్తంలో డబ్బు దొరికిన నిజాయితిగా తెచ్చి ఇచ్చిన అన్వర్‌బాషను పలువురు అభినందించారు.



## యోగా దినోత్సవం జయప్రదం చేయండి

**శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**

**ఆత్మకూరు,జూన్19, ప్రభాతవార్త:**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను జయప్రదం చేయాలని శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 21వతేదిన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో ఉదయం 6గంటలకు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పట్టణ ఎన్డీఏ శ్రేణులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

